

‘ప్రభుత్వం’ నిరాశ
ప్రైవేటు మెరిసె

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్లస్ -2 స్కూల్స్‌లో ఇంటర్ ఫలితాలు నిరాశ పరిచాయి. ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని కాలేజీల్లో నమోదైన ఉత్తీర్ణత శాతం తీసికట్టుగా ఉండడంతో విద్యా ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి కారణం ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించక పోవడంతో పాటు అధ్యాపక **పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి అంశాలు కారణమని పలువురు చెబుతున్నారు.ప్లస్- స్కూల్స్‌లో** ఫలితాలు మరీదారుణంగా ఉన్నాయి. సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రవేశాలపై కూడా ప్రభావం చూపుతుందని పలువురు విశ్లేషిస్తున్నారు. తద్వారా ప్రైవేటు విద్యా సంస్థలకు లైన్ క్లియర్ అవుతుందని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులు చదివే ప్రభుత్వ కళాశాలల్లో వసతులు కల్పించడం **తో పాటు అధ్యాపకులను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరుతున్నారు.**



జయశ్రీ, ఎంపీసీ, 812



గాయత్రి, ఎంపీసీ, 784



పార్వతి, ఎంపీసీ, 717



చాముండేశ్వరి, బైపీసీ, 794



వి.భవ్యశ్రీ, బైపీసీ, 682



జి.కీర్తి బైపీసీ 368

గాజువాక: గాజువాక హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాణించలేకపోయారు.ఉత్తీర్ణతశాతం ఆశించిన స్థాయిలో రాలేదు. కాగా ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థిని జయశ్రీ 812 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాల నుంచి పరీక్షలు రాసిన జాగిలింకి గాయత్రి ఎంపీసీ విభాగంలో 784, పార్వతి లక్ష్మి 717 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో చాముండేశ్వరి 794 మార్కులు, వి.భవ్యశ్రీ 682 మార్కులు సాధించారు.



అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో డీన్‌లు, డీజీఎం

కాగా, హైస్కూల్ ప్లస్ నుంచి ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు గతేడాదికంటే మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ ఏడాది ఎంపీసీలో 41 శాతం, బైపీసీలో 26 శాతం ఫలితాలు సాధించారు. గతేడాది ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 30 శాతం ఫలితాలు మాత్రమే సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో ఈ ఏడాది 29 శాతం, బైపీసీలో ఏడు శాతం ఫలితాలను సాధించగా, గతేడాది 10 శాతంతో సరిపెట్టుకున్నారు. ఈ ఏడాది మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీకి చెందిన జి.కీర్తి 368 మార్కులు, బైపీసీకి చెందిన విద్యార్థిని 308 మార్కులను సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ ప్రశాంతి తెలిపారు.

77 కి 22 మందే పాస్

పెదగంట్యాడ: ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఇస్లాంపేట జూనియర్ కళాశాలలో మొత్తం 77 మంది విద్యార్థులకు గానూ 22 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 19 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. సీఈసీలో 21 మందికి ఏడుగురు మాత్రమే పాసయ్యారు. మొత్తం 22.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది సెకెండ్ ఇయర్ ఎంపీసీలో 10 మంది పరీక్ష రాయగా ముగ్గురు, సెకండ్ ఇయర్ సీఈసీలో 27 మంది పరీక్ష రాయగా 10 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

గతేడాది 109 మంది విద్యార్థులకు గానూ 33 మంది పాసయ్యారు. గత ఏడాది ఫస్ట్ ఇయర్ 50 మంది పరీక్ష రాయగా 11 మంది పాసై 22 శాతం ఉత్తీర్ణత సాధించారని, సెకండ్ ఇయర్ 59 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించగా 35.3 శాతం ఉత్తీర్ణత నమోదయిందని కళాశాల ప్రిన్సిపాల్ వివేకానంద రావు తెలిపారు.

విద్యార్థులకు అభినందన

అక్కిరెడ్డిపాలెం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ గాజువాక బ్రాంచి విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ సంస్థ డీజీఎం డి.హనుమంతరావు తెలిపారు. 470 మార్కులకు గాను వి. జ్యోత్స్న465, బి.శివాణి 464 మార్కులు, సన, ధీరజ్, విజయ్ సాయి, చరణ్‌లు 463 మార్కులు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కేర్ డీన్ వి.శ్రీనివాసరావు, డీన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ చలం పాల్గొన్నారు.

అటకెక్కిన రేషన్ కంది పప్పు..!



నడుపూరులో ఎండీయూ వాహనం వద్ద రేషన్ కోసం కార్డుదారులు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన జొన్నలు, కందిపప్పు (ఫైల్)

పెదగంట్యాడ: **కూటమి** ప్రభుత్వం అధికారంలోకి **వస్తే అది చేస్తాం.. ఇది** చేస్తామంటూ ఊకదంపుడు **ఉపన్యాలిచ్చారు. అధి**కారంలోకి వచ్చిన తర్వాత **హామీల సంగతి సరేకాని..** ఉన్న పథకాలకే ఎసరు **పెట్టారు. ఏప్రిల్ నెల**లో కూడా రేషన్ కార్డుదారు**లకు ఇవ్వాల్సిన కంది**పప్పు పంపిణీని అటకెక్కించారు. **అసలే నిత్యావ**సర సరకులు ఆకాశన్నంటుతున్నాయి. **బహిరంగ** మార్కెట్లో కందిపప్పు కిలో **రూ.140, పంచదార కి**లో రూ.45 ఉంది. ప్రభుత్వం **తెల్లరేషన్ కార్డుదారుల**కు కిలో కందిపప్పు రూ.67, **పంచదార కిలో రూ.34** చొప్పున రాయితీ పై అంద**జేయాల్సి ఉండగా** కొద్ది నెలలుగా పేదింట్లో కంది **పప్పు ఉడకడం లేదు.** ఎండీయూ వాహనాల్లో పేద**లకు ఇవ్వాల్సిన కంది**పప్పు అందించకపోవడంతో వినియోగదారులు కన్నెర్ర చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కేవలం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం మాత్రమే పూర్తి స్థాయిలో పంపిణీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నెలకోసారి అందించే కందిపప్పు, పంచదార పేదలకు ఇవ్వలేకపోతే కూలి పనులు చేసుకునే కుటుంబాన్ని పోషించుకుంటున్న పేదలు తాము ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రేషన్ బియ్యంలో మూడు కిలోల బియ్యం తగ్గించి ఇచ్చే జొన్నలు కూడా ఇవ్వకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని తెల్లరేషన్‌కార్డుదారులు ప్రభుత్వం పై మండిపడుతున్నారు.

వైభవంగా పల్లకీ ఉత్సవం



శ్రీదేవి, భూదేవి సహిత తిరుమలేశునికి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం: **చైత్ర** పౌర్ణమి సందర్భంగా షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం తిరుమలేశునికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచే బాలాజీకి సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. మధ్యాహ్నం దివ్యక్షేత్రంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కోలాటం మధ్య పల్లకీ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సహిత తిరుమలేశునికి విశేష పుష్పాలతో సహస్ర నామార్చన చేశారు.

విరాళాల అందజేత

శ్రీవారి సన్నిధిలో శనివారం జరిగే అన్న ప్రసాద వితరణకు గాజువాక అపెక్స్ డెంటల్ హాస్పటల్ డాక్టర్ శ్రీహర్ష, రమ్య దంపతులు రూ.10 వేలు, షీలానగర్‌కు చెందిన ఎ.రవికుమార్, విజయలక్ష్మి దంపతులు రూ.5116 విరాళాన్ని ట్రస్ట్ ప్రతినిధులకు అందజేశారు.

స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి కొనసాగించాల్సిందే..

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌కు ఆర్థికంగా లాభం చేకూరుస్తున్న కోక్‌ఓవెన్ విభాగంలోని బెంజాయిల్ ప్లాంట్‌లో ఉత్పత్తి నిలుపుదల చేయాలనే ఆలోచనలు విరమించుకుని, పూర్తి సామర్థ్యంతో నడపాలని స్టీల్ సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శనివారం డైరెక్టర్ (ఆపరేషన్స్)కు వినతిపత్రం అందజేశారు. 35 ఏళ్లుగా కోక్‌ఓవెన్స్ గ్యాస్ ద్వారా బెంజిన్, నాఫ్తాలిన్, యూరియా, తార్ వంటి అనేక ఉప ఉత్పత్తులు తయారు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్లాంట్‌కు వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని వివరించారు. ముఖ్యంగా అత్యంత ఖరీదైన బెంజిన్‌కు ప్రత్యేకత ఉందన్నారు. అంతర్జాతీయంగా, చుట్టుపక్కల ఫార్మా కంపెనీల నుంచి బెంజిన్‌కు మంచి డిమాండ్ ఉందన్నారు. యాజమాన్యం వెంటనే బెంజిన్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలని యూనియన్ గౌరవాధ్యక్షుడు జె. అయోధ్యరామ్, అధ్యక్షులు వై.టి. దాస్, ప్రధానకార్యదర్శి యు. రామస్వామి, ఉప ప్రధానకార్యదర్శి టి.వి.కె. రాజు కోరారు.

హష్మీకి ప్రజానాట్యమండలి నివాళి



సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న దాస్

ఉక్కునగరం: ప్రజానాట్య మండలి కళాకారుడు, వీధి నాటికల సృష్టికర్త హష్మీకి ప్రజానాట్య మండలి స్టీల్ డివిజన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. హష్మీ 71వ జయంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో పాటలు పాడి ఆయన సేవలను గుర్తు చేశారు. స్టీల్ సీఐటీయూ అధ్యక్షుడు వై.టి. దాస్ మాట్లాడుతూ సామాజిక రుగ్మతలపై పోరాడి ఒక కొత్త ఒరవడికి హష్మీ నాంది పలికారన్నారు. ఉపన్యాసం ద్వారా ఇచ్చే సందేశం కంటే కళ ద్వారా సందేశం ఇస్తే అది ప్రజల మనస్సుల్లోకి పోతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజల్లో కళలపై ఆసక్తి, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాకారులు సీహెచ్. రామచంద్రరావు, జి. సత్యనారాయణ, పి. రాంబాబు, జి. కామేష్, కొర్లం శ్రీనివాసరావు, ఆర్. కృష్ణార్జున, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ వెంకన్న ఆలయంలో గిరి ప్రదక్షిణ



ఉక్కు వేంకటేశ్వరస్వామి ఆలయంలో గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఉక్కునగరం: స్థానిక సెక్టార్–1 వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఆరు గంటలకు ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షిణ ఆద్యంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ అర్చకులు భావనారాయణ స్వామి, మనోజ్ స్వామి, హరినారాయణ స్వామి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అంతకు ముందు వేకువజామున వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. స్వామి పచ్చ కర్పూరంతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

చందనోత్సవానికి బస్సులన్నీ కండిషన్‌లో ఉండాలి

ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు



మెకానికల్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న అప్పలనాయుడు

సింహాచలం: ఈ నెల 30న జరిగే శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవాన్ని పురస్కరించుకుని నడిపే బస్సులన్నీ కండిషన్‌లో ఉండేలా చూడాలని ఆర్టీసీ విశాఖ రీజినల్ మేనేజర్ అప్పలనాయుడు అధికారులను ఆదేశించారు. సింహాచలం డిపోను శనివారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ చందనోత్సవాన్ని పురస్కరించుకుని సింహాచలం డిపో 51బస్సులు నడుపుతుందని తెలిపారు. వీటిలో 35బస్సులు కొండదిగువ గోశాల నుంచి సింహగిరి పైకి, పది బస్సులు పాత అడవివరం నుంచి కొత్త టోల్‌గేట్ మీదుగా తిరుగుతాయన్నారు. ఆరు బస్సులు శ్రీనివాసనగర్ నుంచి అడవివరం వరకు తిరుగుతాయని తెలిపారు. దేవస్థానం ముందుగా ఆ బస్సులకు నగదు చెల్లిస్తుండటంతో ఉచిత ప్రయాణమే భక్తులకు ఉంటుందని తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా బస్సులను కండిషన్‌లో ఉంచాలని మెకానికల్ సిబ్బందిని ఆదేశించారు. ఫిట్‌నెస్ సర్టిఫై చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజినీర్లు నాయుడు, కొండలరావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు ఎం.ఎస్.రావు, ఇక్బాల్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఒప్పందాలు అమలు చేయాలని పోరుబాట



సమావేశంలో మాట్లాడుతున్న గొలగాని అప్పారావు

గాజువాక: గతంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలపై జీవో జారీ చేసి అమలు చేయాలన్న డిమాండ్‌తో ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఆందోళనలకు సిద్ధం కావాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక కార్యదర్శి గొలగాని అప్పారావు పిలుపునిచ్చారు. గాజువాక సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలంటూ ఇప్పటికే సంతకాలు సేకరించి మున్సిపల్ శాఖామంత్రి నారాయణకు ప్రతులు అందజేశామన్నారు. ఈ డిమాండ్ పై ఆందోళనలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలునిచ్చిందని, ఆ మేరకు జోనల్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో నాయకులు గొల్ల రాము, నక్క నాగరాజు, సోమాదుల గణేష్, సుబన్న, చిన్నారావు, రాజు, సూరిబాబు, సత్యవతి, పద్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెంటమాంబ సదురు ఉత్సవం



పెంటమాంబకు పూజలు చేస్తున్న భక్తులు

పెదగంట్యాడ: నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత పెంటమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి సదురు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దల్లివానిపాలెంలోని పూజారి గృహంలో భక్తులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో గొందేశి మహేశ్వరరెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, గొందేశి సత్యారావు, గొందేశి అప్పలరెడ్డి, యెల్లేటి శ్రీనివాసరావు, కేఎన్ రెడ్డి, గంట్యాడ పైడిరాజు, మొల్లి రమణ, పిట్ట కుంచారావు, ముద్దుర్తి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ఆకతాయిల బెడద



పార్కుగా ఉపయోగిస్తున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన లైటు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు వివేకానందకాలనీలో సచివాలయానికి సమీపంలోని ప్రదేశాన్ని కొందరు ఆకతాయిలు, మందుబాబులు తమ అడ్డాగా వినియోగించుకుంటున్నారు. రాత్రి అయితే చాలు చీకటి ప్రాంతంలో వీరి ఆగడాలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. దీంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారు. వీధి దీపాలు ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతంలో ఆకతాయిల బెడద తగ్గిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇంజినీరింగ్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

కూర్మన్నపాలెం: ఆటోనగర్‌లోని శ్రీరామ ఇంజినీరింగ్ పరిశ్రమలో శనివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రూ. 8 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సకాలంలో చేరుకుని మంటలు అదుపు చేసినట్టు ఆటోనగర్ అగ్నిమాపక దళం ఫైర్‌మెన్ సత్తిబాబు తెలిపారు.

మరింత విస్తృతంగా లయన్స్ సేవలు



సమావేశంలో పాల్గొన్న అతిథులు

గాజువాక: లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాకలో శనివారం నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల లయన్స్ ప్రతినిధుల 44వ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న పీ-4 కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌లు భాగస్వాములు కావాలని కోరారు.సమావేశం అనంతరం 2025–26 సంవత్సరానికి గాను నిర్వహించిన ఎన్నికల్లో సీనియర్ సభ్యుడు నున్న శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్‌గా ఎన్నికయ్యారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్‌వీబీఎస్ఎస్ ప్రసాద్, ఫాస్ట్ రీజన్ చైర్‌పర్సన్ లయన్ బెల్లాన లక్ష్మి, ప్రతినిధులు కోటేశ్వరరావు, లక్ష్మణ్, బలివాడ సత్యారావు, ఆలపాటి సుబ్బారావు, ఎంఎల్‌కేఎన్ అచ్యుతరావు, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని స్టీల్ ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వంశీకృష్ణ కోరారు. శనివారం జరిగిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా తొలగిస్తున్నారన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగిస్తే వారి కుటుంబాలు ఏమవుతాయన్నారు. యాజమాన్యం వెంటనే అక్రమ తొలగింపులను నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కరరావు, నర్సింగరావు, దినేష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



హనుమాన్‌కి పూజలు చేస్తున్న బొడ్డ గోవింద్ తదితరులు



హనుమాన్‌కి పూజలు చేస్తున్న ప్రగడ వేణు తదితరులు



ర్యాలీని ప్రారంభిస్తున్న మాధవ్ తదితరులు

గాజువాక: హనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గాజువాకలో హనుమాన్ బైక్‌ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ వంటిల్లు జంక్షన్‌లో ప్రారంభించారు. అనంతరం ర్యాలీ గాజువాక, పాతగాజువాక మీదుగా విశాఖ నగరంలోని శోభాయాత్రకు తరలి వెళ్లింది. కార్యక్రమంలో కరణంరెడ్డి నర్సింగరావు, ప్రసాదుల శ్రీనివాస్, గంధం వెంకటరావు, దామా సుబ్బారావు, కృష్ణంరాజు, శంకరరావు, పాలిమేర శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సిరసపల్లి నూకరాజు, బొండా ఎల్లాజీరావు, భువనేశ్వరి, గీతా సింగ్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: హనుమాన్ జయంతిని వడ్లపూడిలో శనివారం ఘనంగా నిర్వహించారు. కణితి కాళింగవీధిలోని కోదండరామాలయంలో వేంచేసిన హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. 87 వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రగడ వేణు, దానప్పలు, శంకరరావు, సన్యాసిరావు, రాము పూజలు నిర్వహించారు. ఇదే వార్డు నాయకులు బొడ్డగోవింద్,చిత్రాడ వెంకటరమణతదితరులు అంజన్నను దర్శించుకున్నారు.

➡ ప్రసన్న వేంకటేశ్వర ఆలయంలోబీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు పూజలు చేశారు.

అన్న ప్రసాదాలకు విరాళం అందజేత



ఎస్టీబీఎల్ అధినేత బాలాజీకి చెక్కును అందజేస్తున్న దాతలు

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో ప్రతీ శనివారం అన్నదానం నిర్వహిస్తున్నారు. కాపుజగ్గరాజుపేట, ఎల్ ఎన్ గార్డెన్‌కు చెందిన బొత్స సోమేశ్వరరావు, మాధవి దంపతులు శనివారం అన్నదానం నిమిత్తం రూ.100116 చెక్కును దివ్యక్షేత్రంలో ఎస్టీబీఎల్ అధినేత బాలాజీకి అందజేశారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు

మహారాణిపేట: కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అఖిల పక్ష కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20వ తలపెట్టిన అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నర్సింగరావు పిలుపునిచ్చారు. జగదాంబ వద్ద గల సీఐటీయూ ఆఫీసులో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మే 20 అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని వేసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారుతారన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ మే 20న సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ సమ్మెను విజయవంతం చేయడం ద్వారా మోదీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేఎం శ్రీనివాసరావు, ఆర్‌కే ఎస్‌వీ కుమార్, కోశాధికారి జ్యోతీశ్వరరావు, జిల్లా కార్యదర్శులు బి.జగన్, జి. అప్పలరాజు, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కో కన్వీనర్ కుమార మంగళం తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధన.. సేవలతో నివేదన

గుడివాడ అప్పన్న పేరిట విస్తృతంగా సేవా కార్యక్రమాలు



మిందిలో అభివృద్ధి చేసిన గుడివాడ అప్పన్న పార్క్



మింది జెడ్పీ హై స్కూల్‌లో నిర్మించిన కళా వేదిక

అక్కిరెడ్డిపాలెం: గుడివాడ అప్పన్న పెందుర్తి శాసనసభ్యుడిగా పని చేసి కొద్ది కాలంలోనే పరమపదించారు. అనతి కాలంలో విశాఖ జిల్లాలో మంచి నాయకుడిగా పేరుప్రఖ్యాతలు సంపాదించారు. తర్వాత ఆయన తనయుడు గుడివాడ గురునాథరావు యువజన కాంగ్రెస్ నేతగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రాష్ట్రంలోనే గుడివాడ కుటుంబానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. అయితే స్వర్గీయ గుడివాడ అప్పన్న ఆశయాలకు అనుగుణంగా ఆయన వారసుడు, వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు విస్తృతం చేశారు. స్వర్గీయ గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్‌ను 1994లో స్థాపించారు.

- ట్రస్ట్ ద్వారా పేదలకు ఆహారం అందించడం, నిరుపేద పిల్లలకు విద్య, వైద్యానికి సహకరిస్తున్నారు.నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.
- మింది జిల్లా పరిషత్ హై స్కూల్లో రూ.30 వేల వ్యయంతో సరస్వతీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు
- మింది ఎంపీపీ స్కూల్లో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల కోసం షెడ్ నిర్మించారు.
- గ్రామంలో రామాలయం ఉమారామలింగేశ్వరాలయానికి 316 గజాల స్థలం ఇచ్చారు.
- మింది జెడ్పీ హై స్కూల్లో తరగతి గదులకు రక్షణ గ్రిల్స్, పాఠశాల ప్రాంగణాన్ని స్వర్గీయ గుడివాడ గురునాథరావు కళా ప్రాంగణంగా గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ నిధులతో తీర్చిదిద్దారు.
- అక్కిరెడ్డిపాలెం, మంది, గుడివాడఅప్పన్నకాలనీ శ్మశానవాటికలకు ఏసీ కూలర్ బాక్స్‌లు అందజేశారు.
- మిందిలో స్వర్గీయ గుడివాడ అప్పన్న పేరుతో కల్యాణ మండపం నిర్మించారు. సెంట్రల్ ఏసీ సౌకర్యంతో పేదలకు నామమాత్రపు రుసుంతో వివాహాది శుభకార్యక్రమాలు చేసుకునే వెసులు బాటు కల్పించారు.

ట్రస్ట్ సభ్యులు వీరే : మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్‌గా గుడివాడ అప్పలరామ్మూర్తి, మెంబర్లు గుడివాడ లతీష్, గుడివాడ నాగమణి గురునాథరావు, గుడివాడ రామేశ్వరరావు, పైడా రామారావు, ఈటి చంద్రరావు, ఈటి సన్యాసరావు, ఈటి శ్యామలరావు, ఈటి శ్రీరాములు, ఈటి సురేష్, సిగటాపు గుర్నాథరావు ఉన్నారు.